
# వాసన లేని చిగుళ్ళు

## కోలపల్లి ఈశ్వర్



**నేననుకున్నట్టే జరిగింది.**

**ముందు మూడు వరుసలూ వదిలి పెట్టి అతను నా పక్కనే వచ్చి కూరున్నాడు.**

**ఇలా జరగడంలో అసలు ఆశ్చర్య పడేందు కేమీ లేదు. కారణం చాలా సింపుల్. అతను మగవాడు, నేనాడదాన్ని.**

అతనలా నా పక్కన కూర్చోవడం నాకేమీ ఇబ్బందిగా అనిపించలేదు. కానీ అటు ఎడమ వైపు నాలుగైదు వరుసల్లోని ప్రయాణీకులకు మాత్రం ఈ విషయం సహించరానిదైనట్లుగా వాళ్ళ ముఖ కవళికలను చూడకుండానే చెప్పగలను. ఇందులో లాజిక్ ఏమీ లేదు. మనుషులు అలాగే ప్రవర్తిస్తారు.

సరే ఇప్పుడిక జనం మమ్మల్నిద్దర్నీ పరిశీలనగా చూస్తూ కాలక్షేపం చేయడం మొదలు పెడతారని వేరే చెప్పనక్కర్లేదనుకుంటాను.

అవును. కొన్ని విషయాలు జరక్కూడనివి. తప్పక జరగాలి లేకపోతే థ్రిల్ లేదు. ఆడదాని పక్క మగవాడు కూర్చుంటే అదొక ఆసక్తికరమైన అంశం వాళ్ళకి.

ఇప్పుడు నేను చిన్నగా కదిలి కుడి పక్కకి తిరిగి కిటికీలో నుండి బయటకు చూశాను.

## సింగిల్ పేజీ కథలకు ఆహ్వానం

'ప్రియదత్త' సకుటుంబ సచిత్ర వార పత్రికలో సింగిల్ పేజీ కథలు ప్రచురణార్థం రచయిత(త్రు)లకు ఆహ్వానం పలుకుతున్నాం. సింగిల్ పేజీ కథలు పంపేవారు ఈ క్రింది సూచనలు గమనింప కోరతాము.

★ కథ అర ఠావు సైజులో 3 పేజీలు మించరాదు.

★ పేజీకి ఒక వైపు మాత్రమే రాయాలి.

★ కథ తమ స్వీయ రచన అని, అముద్రితమని, హామీ పత్రాన్ని విధిగా జతపరచాలి.

★ కథ చివరిభాగంలో, చిరునామాను వ్రాయాలి.

★ కథలను త్రిప్పి పంపగోరువారు తగినన్ని స్టాంపులంటించిన స్వంత చిరునామా గల కవరును జతపరచాలి. - ఎడిటర్

ప్లాట్‌ఫారంపై సందడిగా వుంది. కొందరు అమిత ఆసక్తిగా నావైపు చూస్తున్నారు. వాళ్ళు ఈ బస్సు ఎక్కాల్సినవాళ్ళు కాదు. వాళ్ళు ఎక్కవలసింది ఈ బస్సే అయితే నన్ను గమనించే అంత తీరిక వాళ్ళకుండకపోయేది.

ఇదంతా సర్వసాధారణం. ఇప్పుడు నేను వాచీలో టైం చూశాను ఎనిమిదిన్నర.

అతను నన్ను మాట్లాడిస్తాడా అనేది ఇప్పుడు నేనాలోచిస్తున్న పాయింటు.

డ్రైవరు, కండక్టరు హోటల్ నుండి బయటకు వచ్చి బస్సు ఎక్కడం, మిగతా ప్రయాణీకులు కూడా వాళ్ళతోపాటు బస్సులో ప్రవేశించడంతో బయలుదేరింది.

నా కంపానియన్. అదే నా పక్కన కూర్చున్నాయన యువకుడే. చాలా నీట్‌గా వుంది అతని అప్పియరెన్స్. అతను నాతో మాట కలుపుకుంటే బాగానే వుంటుందనుకున్నాను. అయితే ఈ మధ్య జనాల్లో కల్చర్ బాగా పెరిగిపోతున్నదనిపిస్తోంది. ఇలాంటి రొటీన్ చవకబారు పద్ధతులు చాలా తక్కువయ్యాయి. అయితేనేం, మగవాడు మగవాడేగా.

పది నిమిషాల తర్వాత అతను కండక్టర్‌కి డబ్బులిస్తూ "హన్మకొండ" అన్నాడు. కండక్టర్ టికెట్ చిల్లర ఇచ్చాడు. నన్ను కండక్టర్ టికెట్ అడిగాడు నేను కరీంనగర్‌లో బస్సు ఎక్కినప్పుడే. టికెట్ తీసుకున్నాను.

బస్సు వేగంగా పరుగెత్తుతుంటే చల్లగాలికి నా నుదుటిపై ముంగురులు అలవోకగా ఎగిరిపడుతున్నాయి.

మంజు కూడా నాతో వస్తే బాగుండేది. తను పక్కనుంటే మంచి టైం పాస్. ముఖ్యంగా ఇలాంటి సందర్భాల్లో మగవాళ్ళ వ్యవహార శైలిని నవ్వు తెప్పించేలా కామెంట్ చేయడంలో దానికి సాటి రారెవరూ.

ఇప్పుడు సడెన్‌గా మంజు ఒకసారి చెప్పిన సంఘటన గుర్తుకొస్తోంది. ఓసారి తను ఇలాగే ఒంటరిగా సికింద్రాబాద్ నుండి హన్మకొండ వైపు వస్తోందట. పక్కన ఓ మగాడు కూర్చుని ఓ గంటసేపు నానారకాలుగా అవస్థలు పడుతూ దానిని ఇంప్రెస్ చేసి మాటల్లోదించాలని ప్రయత్నించాడట. మంజు అతని వైపు ఆకర్షితురాలవుతున్నట్లే పోజు కొడుతూ వచ్చి ఆలేరులో ఎవరో ఒక ముసలావిడ బస్సెక్కగానే "అంకుల్, మీరు లేచి వెనక్కెళ్ళి కూర్చుంటారా? వెనక బోలెడు సీట్లు ఖాళీగా వున్నాయి" అందట. పాపం ఆ ఆసామీ మొహం ఒక్కసారిగా జీరో వోల్టు బల్బులా డిమ్‌గా మారిపోగా, మరోమాట లేకుండా మొహానికి గంటు పెట్టుకుని తల వొంచుకుని వెనక్కెళ్ళిపోయాడట.

ఈ సంగతి చెబుతూ మంజు పడీపడీ నవ్వింది.


అవును. అలాంటి మగవాళ్ళకు ఇలాంటి ఆడవాళ్ళు సరైన సమాధానం చెప్పగలుగుతారు అనుకున్నానప్పుడు.

అయితే ఇప్పుడు నేనలా ఆలోచించలేకపోతున్నాను. ఇదేం జీవితమో అర్థం కాదు. ఒకప్పుడు తప్పు అనుకున్నవే కొంతకాలం తరువాత సహజం అనిపిస్తాయి. ఒకప్పుడు అభ్యంతరకరమైనవే తరువాత అంగీకారప్రాయమవుతాయి. కాలం మనిషిలో మార్పు తెస్తుందనడానికి అదే నిదర్శనం.

అసలు కాలం ఏం చేయదు. కాలంతోపాటు మనిషి వయసు పెరుగుతుంది. వయసుతో పాటు సత్యం బోధపడుతుంది. సత్యం వెలుగులో అజ్ఞానం పటాపంచలవుతుంది.


గ్యాస్ ట్రబుల్
మలబద్దకము
అజీర్ణము తో
బాధ పడుతున్నారా?
క్యాప్‌జైమ్
చూర్ణమ్ ను వాడండి


తయారుచేయువారు :
చంద్రిక ఆయుర్వేదిక్ ఫార్మసీ
విజయవాడ-9
మార్కెట్ చేయువారు :
రామా మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ & కో.,
పార్కు రోడ్, విజయవాడ-1
ఫోన్ : 2424133







## మధుమేహంపై విజయపథం

రచన : డా. చిత్తర్వుమధు

పుటలు : 146 వెల : 50 రూ.

ప్రతులకు :

**వాహిని బుక్ ట్రస్టు,**
1-9-286/3, విద్యానగర్,
హైదరాబాదు - 500 044.

మధుమేహ వ్యాధి అంటే దీర్ఘకాలం ఇన్సులిన్ పూర్తిగా కాని, కొంతవరకు కాని పని చేయకపోవడం వల్ల గ్లూకోజ్, ఎక్కువగా అవడం, దానితోపాటే మాంస కృత్తుల కొవ్వు పదార్థాల మెటబలైజ్ అయ్యే ప్రక్రియ కూడా దెబ్బతినడం - ఇవీ మధు మేహవ్యాధి నిర్వచనం అంటారు రచయిత డా. మధు.

మధుమేహవ్యాధి గురించి నిర్వచిస్తూ అవి నాలుగు రకాలని అవి టైప్ వన్,టు,త్రీ, ఫోర్ అని వాటిని వివరించే విధం చాలా అర్థవంతంగా ఉంది.

తరువాత వచ్చిన వ్యాధికి మందులు ఏవేవి వాడాలి ఎలా వాడాలి తెలిపారు.

ఇన్సులిన్ గురించిన వివరణ ఇందులో ఉంది. ఇంకా డయాబెటిస్ కోసం చెట్ల మందులు, ఇతర వైద్య విధానాలు, కాంప్లికేషన్స్, డయాబెటీస్‌తో వచ్చే ఇతర వ్యాధులు వీటి చికిత్స, కళ్ళ జబ్బులు, మూత్రపిండాల వ్యాధి (నెఫ్రోపతి), నరాల జబ్బు, మధుమేహ వ్యాధి- లైంగిక సమస్యలు, పాదాల మీద వచ్చే పుండ్లు, అధిక రక్తపుపోరలు, గుండె పోటు (కొరొనరీ ఆర్టరీ డిసీజ్), మెదడు రక్త నాళాల వ్యాధులు, గర్భవతులకు వచ్చే డయాబెటీస్, కొలెస్టరాల్ సమస్యలు, డయాబెటీస్‌లో రాబోయే నవీన వైద్య విధానాలు, హెల్త్ ఎడ్యుకేషన్‌గా వర్గీకరించి ఒక్కొక్క విషయాన్ని సోదాహరణంగా వివరించిన తీరు గమనిస్తే, ఇందులో డా. మధుగారి శ్రద్ధ స్పష్టంగా కన బడుతుంది.

అంతటితో ఆగక 117 పేజీ నుండి ఏయే ఆహారపదార్థాలు ఎంత మోతాదులో తీసుకోవాలి అనే వివరాలు పట్టిక రూపేణా, 128 పేజీ వరకు ఇచ్చారు. ఆ తరువాత 129వ పేజీ నుండి వ్యాధి లక్షణాలు బొమ్మల రూపేణా గూడా వివరించడం మెచ్చుకోదగిన ప్రయత్నం.

వృత్తిరీత్యా వైద్యుడు ప్రవృత్తి రీత్యా మంచి రచయిత కూడా అనిపించుకున్నారు డా. మధు ఈ రచన ద్వారా. మధుమేహ వ్యాధి గ్రస్తులకు కావలసిన మంచి పుస్తకం.

**- గుడిమెట్ల చెన్నయ్య**

అందుకే మనిషి ఆలోచనల్లో మార్పు వస్తుంది.

అయితే నాలోనూ అదే మార్పు చోటు చేసుకుందో? ఏమో!

టికెట్స్ ఇవ్వడం పూర్తయిందనుకుంటా. కండక్టర్ సిగ్నల్ ఇవ్వగానే డ్రైవర్ లైట్స్ ఆఫ్ చేశాడు.

ఇప్పుడెంతో తేలిగ్గా, హాయిగా వుంది. బస్సు పరుగుల్లో, గాలి కెరటాల్లో ఈ చీకటి కలవకపోతే ఇప్పుడీ మధురానుభూతే వుండక పోయేది.

యథాలాపంగా అన్నట్లు కొద్దిగా కదిలి అతన్ని ఒక కంట గమనించాను.

ఖరీదైన రెడీమేడ్ దుస్తుల్లో చక్కని క్రాపుతో, నీట్‌గా గెడ్డం చేసుకుని మొత్తం మీద స్మార్ట్‌గా వున్నాడని మరోసారి అనుకున్నాను.

అబ్బాయిలు అమ్మాయిల్ని చూడ్డమే కాదు, అమ్మాయిలు కూడా అబ్బాయిల్ని అంతే ఇదిగా చూస్తారు. ఈ విషయం నేనోసారి నా పెన్ ఫ్రెండ్‌కి ఒక లెటర్లో ఏదో సందర్భంగా రాసినప్పుడు, అతడు చాలా ఆశ్చర్యపోయాడట. అవునా? ఇది నిజమా? అంటూ అతడు తన లెటర్లో ప్రశ్నించాడు. అప్పటికతని వయసు పదిహేడు, నా వయసు పద్దెనిమిది మాత్రమే.

కానీ ఇప్పుడలాంటి పరిస్థితి లేదు. ఇలాంటి స్త్రీ, పురుష ఆకర్షణకు సంబంధించిన విషయ విజ్ఞానం సర్వం నేటి టీనేజర్లందరికీ బాగా తెలుసు. ఏది తప్పు? ఏది ఒప్పు? అనే విషయాలకు సంబంధించి కూడా కొత్త నిర్వచనాలు రూపొందిస్తున్నారు వాళ్ళు.

ఒక్క చిన్న ఊహ సడెన్‌గా నా మదికి తోచి ఆసక్తిని కలిగించింది. ఇప్పుడు నేనున్న స్థితిలో ఓ కాలేజీ అమ్మాయి, పక్కన అదే ఈడు కుర్రాడూ వుంటే ఎలా వుండేది? అనుమానం లేదు. అయిదు నిమిషాల్లో వాళ్ళు మంచి ఫ్రెండ్స్‌గా మారిపోయేవాళ్ళు. జాలీగా ఈ జర్నీ పూర్తిచేసేవాళ్ళు. బస్సు దిగిపోయే ముందు ఒకరికొకరు తమ అడ్రస్సులూ, ఫోన్ నెంబర్లూ కూడా ఇచ్చేసుకునేవాళ్ళు.

నా విషయంలో అలా ఎందుకు జరగడం లేదు? వయసు ప్రభావమేనా? కావచ్చు.

నిజానికి నా వయసు ఇరవై ఆరు. కానీ అప్పుడే నా యవ్వన జీవితం ముగిసిపోయి నట్లుగా సందేహం కలుగుతుంటుంది. యవ్వనానికి లిమిట్ ఇరవయ్యా? ఇరవై నాలుగా? పద్దెనిమిదేనా? ఎందుకు ఆడవాళ్ళు మరీ తొందరగా ముసలాళ్ళయిపోవాలి?

మరీ ఇబ్బందికరమైన విషయం ఏమిటంటే ఆలోచనలు ఎప్పుడూ పదహారు వయసులో వున్నట్లే వుంటాయి. కానీ సమాజం దాన్ని పట్టించుకోదు. బాహ్యరూపం ఆధారంగానే ఆకర్షణ, గౌరవ మర్యాదల్లో మార్పు చోటు చేసుకుంటుంది.

ఉన్నట్టుండి ఒక్క కుదుపు... ఏమైంది? రోడ్లపై స్పీడు బ్రేకర్లా? కాదు. ఎదురుగా ఒక బస్సు, జీపూ ఒకదాన్నొకటి ఓవర్‌టేక్ చేసే ప్రయత్నం.

ఓవర్‌టేక్ అవును. వయసు మనసుని

ఓవర్‌టేక్ చేసి ముందుకు పోతోంది.

ఈ కుదుపుకి అతను మరికొద్దిగా నా పక్కకి దగ్గరగా జరిగాడని గమనించాను. నిదురలోకి జారుకున్నాడేమో!

ఇతడేం మగాడు. పక్కన పడుచు స్త్రీని పట్టించుకోకుండా నిద్రపోతున్నాడు అనుకున్నాను అతి సహజంగా.

ఆడవాళ్ళ ఆలోచనలే తమాషాగా వుంటాయి అన్నాడోసారి నా పెన్ ఫ్రెండ్. నిజమే! అబ్బాయి కావాలని చొరవ చూపబోతే, అమ్మాయి మొహం తిప్పుకుంటుంది. అబ్బాయి మంచి బాలుడిలా సీరియస్‌గా కూర్చుంటే మనసులో నొచ్చుకుంటుంది.

ఇతనిలో స్పందనలే లేవా? కాస్త మరింత దగ్గరగా నాటకీయంగానైనా ఎందుకు ఒత్తిగిల్లడు?!

భయం కూడా... కొందరు మగాళ్ళని చొరవ చేయనివ్వదంట. ఇది కూడా నా పెన్ ఫ్రెండ్ చెప్పిన మాటే. అతనిలాంటి విషయాలే తరచూ రాస్తుండేవాడు. అంతేగానీ ఎప్పుడూ ప్రేమ గురించిన ఊసే ఎత్తలేదు. చాలా పిరికివాడు. రెండేళ్ళలో అరవై లెటర్లు రాశాడు. ఏం లాభం! అంతా ఊకదంపుడు కబుర్లే. ఏవేవో సినిమాల గురించి, జీవితంలో వేదాంతం గురించి, తన కుటుంబ సమస్యల గురించీ రాస్తూ నా నుండి ఏదో సానుభూతిని పొందాలని తహతహలాడేవాడు. చివరికి విసుగొచ్చి నేనే లెటర్లు రాయడం మానేశాను. రెండు నెలల వరకు నా రిప్లై కోసం అర్థిస్తూ లెటర్ల మీద లెటర్లు రాసి, చివరకు లాభం లేదని గ్రహించి పత్తా లేకుండా పోయాడు.

ఆలోచనలకు కామా పెట్టి పక్కకి తిరిగి అతన్ని గమనించాను. అతను సడెన్‌గా కళ్ళు తెరిచి, నిటారుగా కూర్చుని ముందుకి చూశాడు. నేను చప్పున చూపు మరల్చాను.

ఒక్కసారి తన చేతి వాచీ వంక చూడబోయి, చీకట్లో అది వృథా ప్రయాస అని గుర్తించి, నావైపోసారి చూసి, మళ్ళీ వెనక్కి ఒరిగాడు.

అంతే! ఇంకేమీ జరగలేదు.

ఒకరకమైన నీరసం ఆవరించింది నాలో. నెర్వస్‌గా ఫీలయ్యాను.

మనసులోని ఆలోచనలు ఒక్కసారిగా పెళ్ళి వైపు మళ్ళాయి.

పెళ్ళి...

నా జీవితంలో పెళ్ళి. ఒక ప్రశ్నార్థకమై పోయింది. అమ్మా నాన్నలతో యుద్ధం చేశాను. పెళ్ళి మాటెత్తితే చచ్చిపోతానని బెదిరించాను. వాళ్ళు అలసిపోయారు. వాళ్ళ ఆశలు తీరకుండానే పోయారు.

వాళ్ళు పోయాక తనకు పెళ్ళి అంటేనే

## జాతీయ ఉత్తమనటుడిగా విక్రమ్



**జా**తీయ ఉత్తమనటుడిగా విక్రమ్ (పితామగన్), ఉత్తమనటిగా మీరాజాస్మిన్ (పదమ్ ఒన్ను ఒరు విలాపమ్) ఎంపికయ్యారు. కెమెరా ముందుకొచ్చిన కొత్తలోనే మీరాజాస్మిన్ జాతీయ ఉత్తమనటిగా ఎన్నిక కావడం విశేషం. భాసు చటర్జీ నేతృత్వంలోని 17 మంది సభ్యుల బృందం ఇటీవల ఈ ఎంపిక చేసింది. ఉత్తమ చిత్రంగా మరాఠీ చిత్రం 'శ్వాస్' ఎన్నిక కాగా, సంజయ్‌దత్ నటించిన 'మున్నాభాయ్ ఎం.బి.బి.ఎస్' చిత్రం ఉత్తమ వినోదాత్మక చిత్రంగా ఎంపికైంది. తెలుగు ఉత్తమ చిత్రంగా 'ఐతే', ఫిలిం జర్నలిజంలో స్పెషల్ జ్యూరీ అవార్డుకు వాశిరాజు ప్రకాశం ఎన్నికయ్యారు.

విరక్తి కలిగింది. ఇప్పుడు గవర్నమెంట్ ఉద్యోగం వుంది. లైన్ వేయ ప్రయత్నించే కొలీగ్సూ వున్నారు. అయితే లైన్ స్ట్రెయిట్‌గా వేయంది నేనే. వాళ్ళ అంచనాల్ని తారుమారు చేస్తూ నా చుట్టూ లక్ష్మణరేఖలు గీసేసుకున్నాను. ఇప్పుడెవరూ నా గురించి కల్లో కూడా ఆలోచించే సాహసం చేయరు. అసలు వాళ్ళకి ఆ ఆసక్తే లేకుండా చేసేశాను.

ఒక జడపదార్థంలా ఏళ్ళకు ఏళ్ళు గడిపేశాను. ఇప్పుడు రాయిలాంటి హృదయంలో వాసనల లేత చిగుళ్ళు.

ఏదో మిస్సవుతున్నాను. 'మిస్సు'గా మిగలకూడదనే భావన నాలో చోటు చేసుకుంటోంది. జీవితం బస్సు ప్రయాణం. తోడులేక బోరెత్తిపోతోంది. ఈ చీకటి ఇంకెన్నాళ్ళు?

చీకటి!

బయట చీకటి చిక్కగా పరచుకుని వుంది. అంతులేని చీకటి.

లోపలా, బయటా ఒకటే చీకటి.

చీకటి భరించలేనిది. చీకటి మనిషి జీవితంలో హాయినీ, మత్తునూ ప్రసాదించే అపురూప సన్నివేశాలకు అవకాశమిచ్చే వేదిక.

చీకటిలో ఒంటరితనం శాపంగానూ, భరించరానిదిగానూ అనిపిస్తుంది. చీకటి ఎప్పుడూ మనిషిని భయపెడుతుంది. తోడు కోసం మనిషిని తపించిపోయేలా చేస్తుంది.

అదే చీకటి ఇప్పుడు నాలో మొండితనం గీసిన ఊహాత్మక హద్దుల్ని చెరిపివేయమని సంకేతాలందిస్తున్నది.

వయసు తన కాంక్షలని విస్మరించి, తనని బందీగా మార్చినందుకు, ఆగ్రహావేశాలతో నన్ను నమిలి మింగేసేలా చూస్తున్నట్లుగా భావన!

ఏమిటీ మూర్ఖత్వం! మనిషిని మనిషిగా జీవించక, శిలగా ఎందుకు మారాలి? శిలయినా ఉలి దెబ్బలు తాకి అందమైన శిల్పంగా మారాలని ఉవ్విళ్ళూరుతుంది.

కానీ తను వృథాగా అస్తిత్వానికి అర్థం లేకుండా చేసుకుంటున్నది.

బస్సులో లైట్లు వెలిగాయి. జనగామ వచ్చింది. బస్సులో నుండి కొందరు తమ లగేజీ తీసుకుని దిగిపోతున్నారు.

ఇదే జీవితం. ఇంతే జీవితం.

తన మజిలీ రాగానే మనిషి దిగిపోక తప్పదు. ప్రయాణం అక్కడితో అయిపోతుంది. ఇదే జీవన సత్యం.

అప్రయత్నంగా మనసు నిండా నిరాశా నిస్పృహలు కమ్ముకుని, శరీరం అలసిపోయినట్లుగా తోచింది. కనురెప్పలు వాల్చి గట్టిగా నిట్టూర్చి కిటికీపై ఒరిగిపోయాను.

అంతే మగత నిద్రలోకి జారిపోయాను.

ఎంత సమయం గడిచిందో తెలియదు. కానీ ఒక స్పష్టంగా లేని కల.

ఆ కల ఏమిటో తెలియదు. శరీరం గాలిలో తేలిపోతున్నట్లుగా వుంది. ఒక మనోహరమైన పూల తోటలో నడుస్తున్నానను కుంటాను.

చుట్టూ ఎన్నెన్ని పూలచెట్లో. పేర్లు తెలియని రంగురంగుల పూలు. ఎటుచూసినా పచ్చదనం.

అది వెలుగూ కాదు, చీకటీ కాదు.

వెన్నెల అయి వుంటుంది. చల్లని పిల్ల గాలికి ఒళ్ళు చిన్నగా జలదరించింది. అంతలో వెనక నుండి మంజు.

మంజు నా ప్రాణ సఖి. నా భుజంపై నుండి తన కుడి చేయిని పోనిచ్చి నన్ను మెత్తగా హత్తుకుంటున్నది.

ఎంత హాయిగా వుంది. దీన్నేనా పులకింత అంటారు? అలాగే వుండిపో మంజూ. ఇంకాస్త దగ్గరకానీ...

నీ నులివెచ్చని శ్వాస నా బుగ్గలపై గిలిగింతలను రేపుతోంది.

దేనికోసం వెదుక్కుంటున్నావు మంజూ.

తెలిసింది. నా లేలేత అధరాలపై నీ తీయని పెదవుల స్పర్శ. ఇంకెందుకూ!

ఆ ముద్దు ముద్దయిన ముద్దుకోసమే కదూ!

ఊ...

చాలు ఈ అనుభూతి చాలు. జీవితం ధన్యమైపోయింది.

థ్యాంక్స్..

## నిస్పృహ!

నువ్వు డబ్బున్నోడివి
ఖుషీ చేస్తున్నావు
నేను లేనోడ్ని
కష్టపడుతున్నాను
నువ్వూ - నేను
ఉత్తర దక్షిణ ధృవాలం
ఎన్నటికీ కలవలేం
నువ్వు దివాలా తీస్తే
నా గతే పడుతుంది
నేనింకా కష్టపడితే
నీలా అవగలను
అయినా సరే
నువ్వూ నేను కలవలేం
ఉత్తర దక్షిణ ధృవాలం!

-శైలూషి

ఒక్కసారిగా కళ్ళు తెరిచి చూశాను. ఏదీ మంజు?!

స్వప్నం ముక్కలైపోయింది.

బస్సులో నేను. అదే చీకటి.

అంతలోనే షాక్ తగిలినట్టు ఉలిక్కి పడ్డాను.

అతని చేయి నా భుజంపై నుండి కిందకి పాములాగా పాకుతూ దేనినో తడుముతున్నది.

నిజంగానే ఏదో సర్పం మీద పడినట్టుగా. ఒక్కసారిగా విదిలించి కొట్టాను.

తక్షణం అతను స్ప్రింగ్‌లా దూరం జరిగి నిటారుగా కూర్చున్నాడు.

జరిగిందంతా లీలగా అర్థమైంది. సిగ్గుతో, అవమానంతో కుంచించుకుపోయి, చీర కొంగుని నిండుగా కప్పుకుని, సర్దుకు కూర్చున్నాను. అతని వైపు అసహ్యంగా చూడబోయి అంతలోనే ఆ ప్రయత్నం విరమించుకుని కిటికీలో నుండి బయటకు చూశాను.

ఏం జరిగిందిప్పుడు?

గుండె దడదడా కొట్టుకుంటున్నది. గట్టిగా ఊపిరి పీల్చి వదిలాను.

రెండు నిముషాలు కళ్ళు మూసుకుని మనసుని కుదుటపరచుకునే ప్రయత్నం చేశాను.

జరిగింది ఒక పీడకల. కలకాని వాస్తవం. అతడు చీకటిలో నాలోని ఆడతనం కోరుకున్నాడు అంతే.

అత్యంత సహజంగానే - ఒక మగవాడిలాగే ఒక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రయత్నించాడతను.

తప్పు అతనిది కాదు. జరిగింది తప్పు కూడా కాదు.

తప్పు తనది. ఏ వయసులో జరగవలసిన ముచ్చట ఆ వయసులో జరిగితేనే జీవితానికి సార్థకత. అర్థం లేని ఆవేశపు నిర్ణయాలు, జీవితం పరమార్థాన్ని నిర్వీర్యం చేయకూడదు.

తానిక ఆలస్యం చేయకూడదు. జీవితపు ప్రయాణం పెళ్ళితో సంపూర్ణమవుతుందని మంజు చెప్పిన మాట అక్షర సత్యం.

తనలోని విచక్షణ తనని వక్రమార్గంలో పడకుండా తప్పించింది.

తన ఆత్మగౌరవం చెక్కు చెదరక హుందాగా తలయెత్తుకు నిలబడింది.

చిన్న తడబాటు. ఒక సంయమనంతో కూడిన విశ్లేషణకు దారి వీలు కల్పించింది.

జీవితం ఏ గమ్యం వైపో ఇప్పుడు స్పష్టంగా అర్థమైంది.

తాను బస్సు దిగిపోవలసిన స్టేషన్ వచ్చింది. లగేజీ తీసుకుని పక్కనున్న వ్యక్తిని లక్ష్యపెట్టకుండా బస్సు దిగిపోయాను.

ఎత్తుగా నిలిచిన స్తంభాలపై నియాన్ లైట్లు. ఎదురుగా తారు రోడ్డుపై కాంతులు విసురుతూ వెలుతురు పూలు పూయిస్తున్నాయి. ❋

